క్లుప్తంగా

పనుల గుర్తింపుపై అవగాహన



పదమాయవలసలో పనుల గుర్తింపుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

బలిజిపేట: 2024–25ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధిపనుల గుర్తింపునకు గ్రామాల్లో చిత్రాల ద్వారా సిబ్బంది అవగాహన కల్పించారు. అందులో భాగంగా ఏపీఓ కేశవరావు గురువారం పదమాయవలసలో సూచనలు ఇస్తూ పంచాయతీలలో అవసరమైన పనులు గుర్తించాలని తెలిపారు. రైతులు, ప్రజలకు పనుల గురించి వివరించారు. ఏఏ రకాల పనులకు అనుమతులు లభిస్తాయో చెప్పారు. గ్రామానికి ఉపయోగపడే పనులను ప్రణాళికలో పెట్టుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో సమావేశం ఏర్పాటుచేసుకుని పనుల ప్రణాళిక తయారుచేసుకుంటే వాటిని అమలు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమణి, సిబ్బంది, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

కామాక్షమ్మ ఆలయంలో అన్నసమారాధన



కామాక్షమ్మ ఆలయంలో జరుగుతున్న అన్నసమారాధన

సాలూరు: పట్టణంలోని కామాక్షమ్మ ఆలయంలో గురువారం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రులు ముగిసిన సందర్భంగా ఆలయంలో అన్నసమారాధన చేపట్టగా వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. .

ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనృసింహ స్వామి



భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన లక్ష్మీనృసింహ స్వామి

సీతానగరం: మండలకేంద్రంలోని సువర్ణముఖి నదీ తీరాన వేంచేసిన లక్ష్మీనృసింహ స్వామి గురువారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానఅర్చకుడు పీసపాటి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ముడుపులు చెల్లించడంతో పాటు, క్షీరాభిషేకం చేశారు. స్వామి దర్శనానికి దూర ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో తీర్థప్రసాదాల వితరణ చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్‌స్కూల్ విద్యార్థినులు



రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

సాలూరు: స్కూల్ గేమ్స్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు సాలూరు మండలంలోని పురోహితునివలస మోడల్ స్కూల్ విద్యార్థినులు అర్హతసాధించారని పాఠశాల పీడీ రవి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ, విజయనగరంలోని విజ్జీ స్టేడియంలో నిర్వహించిన క్రీడాకారుల ఎంపిక పోటీల్లో భాగంగా అండర్-19 బాస్కెట్ బాల్ గర్ల్స్ విభాగంలో పురోహితునివలస ఆదర్శపాఠశాలకు చెందిన బి.షర్మిల, జి.బిందుమాధవి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హతసాధించారన్నారు. స్టాండ్ బైలుగా యోగేంద్ర, శ్రావణిలు సెలక్ట్‌అయ్యారని చెప్పారు. ఈ సందర్భంగా వారిని పీడీ, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల సీజ్

కొమరాడ: మండలంలోని కూనేరు రామభద్రపురం ఇసుక రీచ్ నుంచి నకిలీ వే బిల్లులతో వెళ్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసినట్టు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ ఎం.గోపాలకృష్ణ చెప్పారు. గురువారం ఇసుక రీచ్‌లను పరిశీలించారు. ఈ నేపథ్యంలో రహదారిపై వెళ్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లు ఆపి వారి వద్ద ఉన్న రవాణా అనుమతి పత్రాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో వారి వద్ద ఉన్న ఓ కంపెనీ పేరు ఉన్న వే బిల్లులను స్వాధీనం చేసుకుని ట్రాక్టర్లు కొమరాడ పోలీస్ స్టేషన్‌కు తరలించామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని చెప్పారు.

ప్రజారోగ్యానికి రక్ష..

ఆరోగ్య సురక్ష



పదమాయవలసలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద అవ్వతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

- ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: రాష్ట్రంలో పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం రక్షగా మారిందని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు బలిజిపేట మండలంలోని పదమాయవలసలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా శిబిరానికి హాజరైన రోగులతో మాట్లాడారు. అలాగే వైద్యసిబ్బంది అందిస్తున్న సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.దుర్గేశ్వరి, వైద్యాధికారులు కిరణ్మయి, శివగాయత్రి, సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీతానగరంలో..

సీతానగరం: రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్పెషలిస్ట్ డాక్టర్లతో అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం సీతానగరంలోని ఉన్నత పాఠశాలలో పీహెచ్‌సీ డాక్టర్ కె.శిరీష పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఉచితవైద్య శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.కృష్ణమహేష్‌రెడ్డి, సర్పంచ్ జె. తేరేజమ్మ, జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, సచివాలయ కన్వీనర్లు బి. సూర్యనారాయణ, ఎస్.కిరణ్‌కుమార్, పంచాయతీ ఈఓ జె.వెంకటరావు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఆర్వీ పార్థసారథి, ఎస్. వెంకటరమణ, గ్రామ వలంటీర్లు, పెదభోగిలి-2 సచివాలయ ఉద్యోగులు, సీహెచ్‌ఓ ఎస్వీ రమణ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ సూపర్‌వైజర్ పూర్ణిమ, సిబ్బంది, 104 సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

అయోడైజ్డ్ ఉప్పు వాడకంపై అవగాహన

ప్రతిఒక్కరూ అయోడైజ్డ్ ఉప్పునే ఆహార పదార్థాల్లో వినియోగించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డీఐఓ) డాక్టర్ టి.జగన్మోహనరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సీతానగరం ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచితవైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మందులిచ్చే సిబ్బందివద్ద అయోడైజ్డ్ ఉప్పు వాడకంపై ఏర్పాటు చేసిన స్టాల్ దగ్గర మాట్లాడుతూ ప్రజలు అయోడిన్ లోపంతో ప్రజల్లో ప్రబలే ఆరోగ్య పరమైన సమస్యలపై అవగాహన కల్పించారు. ఉప్పు వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని తద్వారా హృద్రోగ సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్వీ రమణ, పీహెచ్‌సీ సీహెచ్‌ఓ ఎస్‌వీ రమణ, సూపర్‌వైజర్ శర్మ, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ ఎస్‌ఓ పూర్ణిమ, ఎంఈఓ జి.సూరిదేముడు పాల్గొన్నారు.



సీతానగరం: వృద్ధులకు మందులకిట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు



సీతానగరం: మందుల వాడకంపై అవగాహన కల్పిస్తున్న డీఐఓ జగన్మోహనరావు

పజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి

పార్వతీపురంటౌన్: పజల ఆరోగ్య పరిస్థితులను మెరుగు పరిచేందుకు కృషిచేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు మండలంలోని కృష్ణపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొని ప్రజలకు అందిస్తున్న ఉచిత వైద్యసేవలను గురించి వైద్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రజలకు మెడికల్ క్యాంప్‌లో అందిస్తున్న సౌకర్యాలు, మందులు పంపిణీని పరిశీలించారు.



పార్వతీపురం టౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు

సామాజిక తనిఖీకి ముసాయిదా ప్రదర్శన



సీతానగరం: ఈపంట నమోదు జాబితాను కె వెంకటాపురంలో పరిశీలిస్తున్న ఏఓ ఎస్.అవినాష్

బలిజిపేట: ఈ-క్రాప్ ఖరీఫ్ 2023 సామాజిక తనిఖీ నిమిత్తం ముసాయిదాలను ఆర్బీకేలలో ప్రదర్శించారు. అందులో భాగంగా బలిజిపేట మండలంలోని వంతరాంలో గురువారం ఈ క్రాప్ నమోదైన రైతుల జాబితాను గ్రామసభలో చదివి వినిపించారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సవరణ నిమిత్తం రాత పూర్వకంగా తెలియజేయాలని చెప్పారు. తదుపరి తుది జాబితా నవంబరు 1న ప్రచురిస్తామన్నారు. తెలిపారు. ఆతరువాత ఎటువంటి మార్పులకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ప్రతి రైతుభరోసా కేంద్రాల్లో ఇదే విధంగా రైతుల జాబితాను చదివి వినిపించి ప్రదర్శించనున్నట్లు ఏఓ శ్రావణ్ తెలిపారు. దీనిపై రైతులు అప్రమత్తమై సవరణలు ఉంటే వెంటనే తెలియచేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



వంతరాంలో జాబితా ప్రదర్శిస్తున్న సిబ్బంది

పంట నమోదు జాబితాను సరిచేసుకోవాలి

సీతానగరం: మండలంలోని రైతులు 2023 ఖరీఫ్ సీజన్‌లో వేసిన పంటల వివరాలపై గ్రామాల్లో ప్రారంభించిన సామాజిక తనిఖీని వినియోగించుకుని జాబితాలో పేర్లు తప్పుగా ఉంటే సరిచేసుకోవాలని ఏఓ ఎస్.అవినాష్ సూచించారు. ఈ మేరకు గురువారం కె.వెంకటాపురం, జోగింపేట గ్రామాల సచివాలయాలవద్ద వ్యవసాయ సహాయకులు వేలాడ దీసిన పంట నమోదు జాబితాలను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బి.అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ బి.గౌరునాయుడు, బి.ముకుందరావు, వ్యవసాయ సహాయకులు, రైతులు, శ్రమశక్తి సంఘాల సభ్యులు, గ్రామవలంటీర్లు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువరాదు



విద్యార్థులకు పోలీస్ అమరవీరుల త్యాగాలను వివరిస్తున్న ఎస్ఐ

గుమ్మలక్ష్మీపురం: విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేమని ఎల్విన్‌పేట ఎస్ఐ ఎస్.షన్ముఖరావు అన్నారు. పోలీస్ అమర వీరులసంస్మరణ వారోత్సవాలలో భాగంగా గురువా రం గుమ్మలక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల ప్రధాన కర్తవ్యమని, దయ, సహనం, భయం లేదా పక్షపాతం, ఇతరుల హక్కుల పట్ల పక్షపాతం లేకుండా ప్రవర్తించే పోలీసులను స్ఫూర్తిగా తీసుకొని శాంతిభద్రతల పరిరక్షణకు విద్యార్థులంతా తోడ్పాటునందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బిడ్డిక భీముడు, ఉపాధ్యాయులు ఎం.సీతన్న, మురళీధర్ పాల్గొన్నారు.

విద్యారంగానికి పెద్దపీట



తంపటాపల్లి ప్రభుత్వ పాఠశాలలో సిబ్బందికి వంట పాత్రలు అందిస్తున్న ఎంపీపీ, ఎంఈఓ

పాలకొండ రూరల్: విద్యా రంగానికి జగనన్న ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎంపీపీ బొమ్మాళి భాను అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణకు సర్కారు సమకూర్చిన నూతన వంట పాత్రలను నిర్వాహకులకు గురువారం అందించారు. మండలంలోని తంపటాపల్లి పాఠశాలను ఎంఈఓ-2 కె.సోంబాబుతో కలిసి సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న బోధనపై ఆరా తీసారు. మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎండీఎం సిబ్బందికి నూతన వంట పాత్రలు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోవిందరాజులు పాల్గొన్నారు.

ఆక్రమణల గుర్తింపు

భామిని: మండలంలోని బత్తిలి మేజర్ పంచాయతీ బస్టాండ్ కూడలిలో రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణలను మండల మోనిటరింగ్ అధికారులు గురువారం గుర్తించారు. తహసీల్దార్ నీలాపు అప్పారావు, ఆర్‌అండ్‌బీ ఏఈ జగన్నాధరాజు, బత్తిలి ఎస్ఐ యతిరాజుల అమ్మానరావు ఆధ్వర్యంలో ఆక్రమణలను గుర్తించారు. ఎంపీటీసీ టింగ అన్నాజీరావు సారథ్యంలో ఏబీ రోడ్డుకు ఇరువైపుల కొలతలు కొలిచి ఆక్రమణలకు రెడ్ మార్కులు వేసి ఆక్రమణదారులకు హెచ్చరించారు. ఎంపీడీఓ జి.చంద్రరావు, ఏఎస్ఐ గురుమూర్తి ఉన్నారు.



బత్తిలి బస్టాండ్‌లో కొలతలు వేస్తున్న మోనిటరింగ్ అధికారులు

ఉద్యానవన పంటల సాగుకు రాయితీ

కొమరాడ: ఉద్యానవన పంటల సాగుకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కళ్లికోట గ్రామంలో రైతులతో కలసి గురువారం గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఈ క్రాప్‌కు సంబంధించి జాబితాను సచివాలయంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులంతా ప్రతి పంటకు ఈ క్రాప్ చేయించుకోవాలని సూచించారు. ఈ క్రాప్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సర్పంచ్ దత్తి మురళీకృష్ణ, వ్యవసాయ సహాయకులు వెంకటి, సాయి పలువురు రైతులు పాల్గొన్నారు.



కళ్లికోటలో ఈ క్రాప్ జాబితాను ప్రదర్శిస్తున్న ఉద్యానవన శాఖాధికారి సత్యానారాయణరెడ్డి

31న కోరన్న, మంగన్న సంస్మరణ సభ

గుమ్మలక్ష్మీపురం: శ్రీకాకుళం రైతాంగ పోరాట ఉద్యమంలో అసువులు బాసిన కామ్రెడ్లు కోరన్న, మంగన్నల వర్ధంతి సందర్భంగా ఈ నెల 31న గుమ్మలక్ష్మీపురం బీఎస్ఆర్ కళింగ వైశ్య కల్యాణ మండపం వద్ద వారి సంస్మరణ సభను నిర్వహించనున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి తోట జీవన్న, కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, కొండంగి లింగరాజు తెలిపారు. ఈ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను వారు స్థానికంగా గురువారం విడుదల చేశారు. సంస్మరణసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యుడు పి.కామేశ్వరరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీలు

పాలకొండ రూరల్:

పట్టణంలో పోరంబోకు భూముల ఆక్రమణలపై అందిన ఫిర్యాదుల మేరకు విజిలెన్స్ సీఐ సతీష్‌కుమార్ నేతృత్వంలో అధికారులు గురువారం పాలకొండ పట్టణంలో పర్యటించారు. ఫిర్యాదుదారు నానాజీరావు సమక్షంలో రెవెన్యూ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. డిప్యూటీ తహసీల్దార్ బి.బుచ్చయ్య, మండల సర్వేయర్ పి.వెంకటరావు, వీఆర్వోలు బి.సాయి శ్రీనివాస్, జయప్రద తదితరులతో కలిసి పలు పోరంబోకు స్థలాలను పరిశీలించారు. తాము సేకరించిన వివరాల నివేదికను తమ శాఖ ఉన్నతాధికారులకు అందిస్తామని విజిలెన్స్ సీఐ తెలిపారు.



పట్టణ పరిధిలో పోరంబోకు స్థలాల వివరాలు రెవెన్యూ అధికారుల నుంచి సేకరిస్తున్న విజిలెన్స్ సీఐ

సన్నాహక సమావేశం విజయవంతం చేయండి

- ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర



సాలూరు: సామాజిక సాధికార బస్సు యాత్ర వచ్చే నెల 8వ తేదీన సాలూరులో జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై ఈ నెల 29న పట్టణంలో నిర్వహించనున్న సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖామంత్రి పీడిక రాజన్నదొర పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన పట్టణంలోని తన గృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని బైపాస్ రోడ్డు డంపింగ్ యార్డు దాటిన తరువాత బుడా లే అవుట్ పక్కన గల ఖాళీ స్థలంలో ఈ సమావేశం ఈ నెల 29న మధ్యాహ్నం 2.30 గంటలకు జరగనుందని తెలిపారు. విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సిపి జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు తదితర ప్రముఖులు సమావేశానికి హాజరు కానున్నారని చెప్పారు. ఈ సమావేశానికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు, నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులు కలిగిన వారంతా బాధ్యతగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అరులందరికీ ఓటుహక్కు

సీతానగరం: మండలంలో అర్హులైన వారందరికీ ఓటుహక్కు కల్పించడానికి, ఓటర్ల జాబితాలో పేరుండి మృతి చెందిన వారి పేర్లు తొలగించి కచ్చితమైన ఓటర్ల జాబితాను తయారుచేయడం కోసం చర్యలు చేపడుతున్నామని తహసీల్దార్ ఎన్వీ రమణ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఉత్తర్వుల మేరకు శుక్రవారం ఓటర్ల జాబితాకు సంబంధించి డ్రాఫ్ట్ పబ్లికేషన్ జరుగుతుందని మండలంలోని 62 పోలింగ్ కేంద్రాలవద్ద బీఎల్వోలు జాబితాలను ఉంచుతారని చెప్పారు. ప్రతి బీఎల్వో నిర్దేశించిన డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ విషయంపై గ్రామసభ నిర్వహించి జాబితాను ప్రజలకు చదివి వినిపిస్తారన్నారు. ఇప్పటికే మృతి చెందినవారు, శాశ్వతంగా గ్రామాంతరం వెళ్లిపోయిన వారిని ఫారం-7 ద్వారా తొలగించనున్నామని చెప్పారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వారిని ఎన్‌రోల్ చేసి ఓటుహక్కు కల్పిస్తామన్నారు. ఓటర్ల తొలగింపు, చేర్పుల విషయమై ప్రజలకు బీఎల్వోలు అవగాహన కల్పించాలని సూచించినట్లు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలకు అవగాహన సదస్సు నిర్వహించనున్నామని బీఎల్వోలంతా హాజరు కావాలని కోరారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ ఎన్వీరమణ

సప్తధాన్య అంకుర కషాయం తయారీ

బలిజిపేట: సప్తధాన్య అంకుర కషాయం తయారు చేయడంపై మండల కేంద్రంలోని రైతులకు ఎంసీఆర్‌పీ లక్ష్మి గురువారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ ద్రావణం తయారీకి 7రకాల ద్విదళ గింజలు పెసలు, మినుములు, కందులు వంటివి 100గ్రాముల వంతున తీసుకుని 12గంటలు నానబెట్టి తర్వాత వస్త్రంలో మూటకట్టి మొలకలు వచ్చిన తరువాత వాటిని మెత్తగా పేస్ట్‌లా చేసి 200లీటర్ల గోమూత్రంలో కలిపి 24గంటలు పులియబెట్టాలని తెలిపారు. దీనిని వరిచేనుకు కొట్టడం వల్ల గింజ బరువుతో పాటు రంగు నాణ్యత పెరుగుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఈ ద్రావణాన్ని తయారు చేసుకోవడం ఎంతో మంచిదని హితవు పలికారు. కార్యక్రమంలో రైతు బి.సత్యనారాయణ మూర్తి, ఐసీఆర్‌పీ తిరుపతిరావు, రైతులు పాల్గొన్నారు.



ద్రావణం తయారీకి సేకరించిన ముడిసరుకు

ఎస్ఈఏఎస్ పరీక్షను విజయవంతం చేయండి

బలిజిపేట: వచ్చేనెల 3వ తేదీన 19పాఠశాలల్లో నిర్వహించనున్న ఎస్ఈఏఎస్ పరీక్షను విజయవంతం చేయాలని ఎంఈఓ సామల సింహాచలం కోరారు. ఈ మేరకు బలిజిపేట ఎంఈఓ కార్యాలయంలో ఎస్ఈఏఎస్ ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్, సంబంధిత ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర విద్యాసాధన సర్వే పరీక్షను వచ్చేనెల 3వ తేదీన 19పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. మూడు, ఆరు, తొమ్మిదవ తరగతులకు చెందిన సుమారు 700మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు 36మంది డిగ్రీ ఇంజినీరింగ్, బీఈడీ తదితర అర్హతలు కలిగిన అభ్యర్థులను నియమించనున్నట్లు చెప్పారు. ప్రాక్టీస్ పేపర్లు విద్యార్థులతో చేయించేందుకు ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు పాల్గొన్నారు.



మావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ సామల

యువత సన్మార్గంలో నడవాలి



వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాసరావు తదితరులు

సాలూరు: యువత సన్మార్గంలో నడుస్తూ, ఉన్నత స్థాయికి ఎదగాలని పట్టణ సీఐ శ్రీనివాసరావు హితవు పలికారు. పోలీసుఅమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సాలూరు పట్టణంలోని సత్యసాయి జూనియర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ విద్యార్థులు సద్బుద్ధితో మెలగాలని సూచించారు. సమాజ పురోభివృద్ధికి విద్యార్థులు తోడ్పడాలని చెబుతూ చట్టాలు, వాటి ఆవశ్యకతను, పోలీస్ సంస్మరణ దిన ప్రాముఖ్యతను వివరించారు.ఈ మేరకు విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాదరావు, ఎస్సైలు నరసింహమూర్తి, భాస్కరరావు, రామానుజన్ గణిత క్లబ్ వ్యవస్థాపకుడు రంభ రజనీకాంత్, లయన్స్ క్లబ్ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొండకు తరలిన భవానీ భక్తులు

భామిని: బత్తిలి కోటదుర్గమ్మ సన్నిధిలో భవానీ దీక్ష తీసుకొన్న భవానీలు విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో మొక్కులు తీర్చుకొనడానికి గురువారం తరలివెళ్లారు. ముందుగా కోటదుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులు చెల్లించి తరలివెళ్లారు. కుటుంబ సభ్యులు వెంట వచ్చి సాగనంపారు.